


# పథ నిర్దేశకుడు

గోవర్ధనం కిరణ్‌కుమార్

**ఆరుబయట లాన్‌లో పడక కుర్చీలో కూర్చుని ఆలోచిస్తున్నాడు సూర్యారావు. బోర్‌గా వుంది. అలా బయటకు ఈవినింగ్ వాక్‌కు వెళదామా అంటే కొడుకు రాజశేఖర్, కోడలు సునందలు ఇంకా ఆఫీసుల నుంచి ఇంటికి రాలేదు. పది నిమిషాల క్రితమే స్కూలు నుంచి వచ్చిన మనవడు, మనవరాలు కాళ్ళు మొఖం కడుక్కొని డ్రెస్ మార్చుకుంటున్నట్టున్నారు.**

పనిమనిషి రోజూ సాయంత్రం నాలుగు గంటలకు వచ్చి ఏడు గంటలకు వెళుతుంది. ఇంటిపని చేయడమేకాక సునందకు వంటలో కూడా సాయం చేస్తుంది. పిల్లలకు కాళ్ళు ముఖం కడిగించి, బట్టలు మార్పించి ఏదో ఒక చిరుతిండి చేసి ఇస్తుంది. ఆ అమ్మాయి జ్వరం వచ్చిందని ఇవాళ రాలేదు. అందుకని పిల్లలే ఫ్రెషప్ అవుతున్నట్టున్నారు. ఇంట్లోంచి చప్పుడు వినపడుతోంది. చిన్నపిల్లలిద్దరిని ఒంటరిగా వదిలి బయటకు వెళ్ళబుద్ధికాలేదు.

ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు- నెలరోజుల క్రితం వరకు ఊర్లో ఉంటే ఈపాటికి ఏం చేస్తూ ఉండేవాడిని అని. పొద్దుననగా పొలానికి వెళ్ళి గట్టువెంట ఉండి కూలీలను పర్యవేక్షిస్తూ సాయంత్రం అయిదారు గంటలదాకా అక్కడే ఉండేవాడు. చీకటిపడే సమయానికి ఇంటికి చేరి స్నానంచేసి భార్య ఇచ్చిన టీ తాగి అలా రచ్చబండ దగ్గరికో గ్రామ పంచాయితీ ఆఫీసు దగ్గరికో చేరేవాడు. అక్కడ చేరిన నలుగురిలో దేశ రాజకీయాలు దగ్గరి నుంచి పంటలకు వచ్చే తెగుళ్ళ వరకు పిచ్చాపాటిగా మాట్లాడుకునేవారు. బడిపంతులుగా రిటైరైన రెండేళ్ళ నుంచి అదే పని. ఎప్పుడో పాతికేళ్ళ క్రితం టీచర్‌గా ఆ మారుమూల గ్రామానికి వచ్చిన సూర్యారావుకి ఆ తరువాత ట్రాన్స్‌ఫర్ కాలేదు. ఆ ఊరు నచ్చడంతో తనూ ప్రయత్నించలేదు. కాలక్రమేణా తనూ ఒక పదిఎకరాల పొలం కొని వ్యవసాయం మొదలుపెట్టాడు. ఇక అప్పటినుంచి ఆ ఊరునే సొంత ఊరుగా భావించుకున్నాడు. ఉన్న ఒక్క కొడుకుని చక్కగా చదివించాడు. అతను క్లాస్ వన్ ఆఫీసర్‌గా హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. జాబ్ వచ్చిన కొత్తలోనే కొడుక్కి పెళ్ళిచేశాడు. కోడలికి బ్యాంకు ఉద్యోగం. మంచి ర్యాంకులోనే ఉంది.

రాజశేఖర్ హైదరాబాద్‌లోనే స్థిరపడ్డాడు. ఇంకా ఆ ఊర్లో కష్టపడటం ఎందుకు. హాయిగా నా దగ్గరికి వచ్చి రెస్టు తీసుకోమని తల్లిదండ్రులను బతిమలాడేవాడు. కాని సూర్యారావుకి అది ఇష్టం లేదు. తనకి ఇక్కడ ప్రశాంతంగా ఉందని, అవసరమైనప్పుడు నీ దగ్గరకే వస్తానంటూ దాటవేసేవాడు. కొడుకు బాధపడతాడని ఏదో ఒకటి రెండు పండగలకు భార్యతోసహా హైదరాబాద్ వెళ్ళి వారం పదిరోజులు ఉండి వస్తూండేవాడు. అలాంటిది హఠాత్తుగా రెండు నెలల కిందట భార్య హార్ట్ ఎటాక్‌తో మరణించడంతో ఒంటరివాడయ్యాడు. తన ప్రపంచమంతా తలకిందులైంది. అప్పటినుంచి ఏదో పరధ్యానంగా ఉండేవాడు. అలా తండ్రి ఒంటరిగా బాధపడుతుండటం చూడలేక రాజశేఖర్ సూర్యారావుని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. పొలం కౌలుకు ఇచ్చేశాడు. రోజూ కనీసం మనవళ్ళతో గడిపితేనన్నా బాధ మరిచిపోతానేమోనని సూర్యారావు కూడా ఈసారి అంతగా బెట్టు చేయలేదు.

పొద్దున్నే కొడుకు, కోడలు ఉద్యోగాలకు; పిల్లలిద్దరూ స్కూలుకు వెళ్ళిపోవడంతో ఏంచేయాలో అర్థంకాక అలా లైబ్రరీకి వెళ్ళి చదవడం మొదలుపెట్టాడు. తొమ్మిది గంటలకు అందరూ వెళ్ళిపోగానే నెమ్మదిగా తయారై ఇంత టిఫిన్ తిని లైబ్రరీకి వెళ్ళేవాడు. మధ్యాహ్నం వచ్చి భోజనం చేసి పడుకునేవాడు. సాయంత్రం ఈవినింగ్ వాక్, అలా చల్లగాలికి వెళ్ళి పార్కులో తిరిగి చీకటి పడేవేళకి ఇంటికి వచ్చేవాడు. ఈ లోపు ఆఫీసు నుంచి ఇంటికి వచ్చిన కొడుకు, కోడలితో కాసేపు ముచ్చట్లు పెట్టడం. మాట్లాడుతూనే కోడలు చకచకా వంటచేసి వడ్డిస్తే అందరూ కలిసి సరదాగా భోజనం చేయటం, తన గదిలోకి వెళ్ళి పుస్తకాలు తిరగేస్తూ నిద్రవచ్చినప్పుడు పడుకోవడం. ఇదే దినచర్య అయింది. ఇప్పుడిప్పుడే సూర్యారావు నగర జీవితానికి అలవాటుపడుతున్నాడు. కాని ఏదో విసుగ్గానే ఉంది. అనుకోకుండానే ఏవో ఆలోచనలు చుట్టుముడుతున్నాయి. ఉన్నట్టుండి తన

ఆలోచనల్నించి తేరుకుని చుట్టూ ముసురుకున్న చీకటిని చూశాడు సూర్యారావు. ఏంటో రానురాను తనకి పరధ్యానం ఎక్కువైపోతోంది అనుకున్నాడు. అప్పుడు గుర్తొచ్చింది. చీకటి పడుతున్నా ఇంకా కొడుకూ కోడలు ఇంటికి రాలేదని ఏం జరిగిందో తెలుసుకోవడానికి హాల్లోకి వెళ్ళి రాజశేఖర్ మొబైల్ ఫోన్‌కు రింగ్ చేశాడు. ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగ్ కావడంతో భార్యకి బ్యాంకులో లేటు అయిందని ఆమెను తీసుకురావడం కోసం తనూ అక్కడే ఆగినట్టు కొడుకు చెప్పడంతో హాయిగా నిట్టూర్చాడు సూర్యారావు.

హాల్లో పిల్లలు చదువుకుంటున్నారు. మనవడు సూర్యతేజ థర్డ్ స్టాండర్డ్, మనవరాలు వెన్నెల సెవెంత్‌క్లాస్ చదువుతున్నారు. ఇద్దరు సెంట్రల్ స్కూల్‌లో చదువుతుండడంతో ఆ సిలబస్‌ను పూర్తి చేయడానికి ఇంటికి వచ్చినా ఎక్కువసేపు పుస్తకాలతోనే కుస్తీలు పడుతుంటారు. హోంవర్క్ పూర్తి అయినట్టుంది. పిల్లలు పుస్తకాలు మూసేస్తుండగా సూర్యారావు వెళ్ళి పక్కన కూర్చున్నాడు. తాతయ్యను చూడగానే పిల్లలు ఆప్యాయంగా వెళ్ళి ఒళ్ళో కూర్చున్నారు. మనవడు, మనవరాలు స్కూలు కబుర్లు చెబుతుంటే ఆసక్తిగా విన్నాడు. ఆ వయస్సులోనే పిల్లల తెలివికి ఆశ్చర్యపోయాడు సూర్యారావు. అంతేకాదు స్వతహాగా తనూ ఉపాధ్యాయుడు కావడంతో మిగిలిన విద్యార్థులతో తన మనవలను పోల్చి చూసుకుని ఆనందించాడు. ఏవైనా రైమ్స్ చెప్పమని మనవడిని అడిగాడు సూర్యారావు. వాడు చిన్నప్పటి నుంచి చదువుకున్న రైమ్స్ ఒక్కటి కూడా పొల్లుపోకుండా చెప్పాడు.

సూర్యారావు ఆశ్చర్యపోయాడు.

తాతయ్యా ఇది ఆఖరి రైమ్ అంటూ 'రైన్‌రైన్ గో ఎవే' అంటూ చదివి దానికి వాడు అర్థం చెబుతుంటే సూర్యారావు మనస్సు చివుక్కుమంది. రెండుమూడేళ్ళుగా దేశంలో వర్షాలు లేక ఒకపక్క రైతులు అల్లాడుతుంటే, మరోపక్క మహబూబ్‌నగర్, అనంతపురం, నల్లగొండ వంటి జిల్లాలు ఎడారులుగా మారిపోతుంటే, పిల్లలచేత కాన్వెంట్ స్కూళ్ళలో వర్షాలు రావద్దంటూ చదివిస్తున్నాం. ఇది ఎంతవరకు సమంజసం. పిల్లలు చదివినంత మాత్రాన వర్షాలు వస్తాయి, రావు అన్నది కాదు సమస్య. వర్షం విలువ ఏమిటో పిల్లలకు తెలియజెప్పడంలో విఫలమవుతున్నాం. బాధనిపించింది. ఏం చదువులో ఏమో అని నిట్టూర్చాడు సూర్యారావు.

గేటు బయట కారు హారన్ మోగింది.

"మమ్మీడాడీ వచ్చారు" అంటూ గేటు తీయడానికి మనవరాలు బయటకు పరిగెత్తింది. అక్క వెంట తమ్ముడూ పరుగు తీశాడు.

"ఏంనాన్నా పిల్లలు సతాయించారా?" కారు గ్యారేజీలో పెట్టి లోపలికి వచ్చిన రాజశేఖర్ ప్రశ్నించాడు తండ్రిని.

"లేదురా పిల్లలతో మాట్లాడుతూ కూచుంటే టైం తెలియనేలేదు" అన్నాడు సూర్యారావు.

"ఈపూట కూడా పనమ్మాయి రాలేదా" అడిగింది సునంద.

"లేదమ్మా జ్వరం అలాగే ఉందట రానని చెప్పింది" అన్నాడు సూర్యారావు.

సునంద ఇంట్లోకి వెళ్ళి ఫ్రెషప్ అయి వచ్చేలోపు రాజశేఖర్ అందరికోసం టీ తయారుచేసి తీసుకువచ్చాడు. టీ తాగుతూ కూచున్నారు ముగ్గురు.

"పనమ్మాయి కూడా రాలేదు ఇప్పుడు వంట ఏం చేసుకుంటామోయ్! హాయిగా వెళ్ళి హోటల్లో భోజనం చేసివద్దాం పద" అన్నాడు రాజశేఖర్ భార్యతో.

"అవును, అలసిపోయి వచ్చారు. ఇప్పుడు వంటేం చేసుకుంటారు. చక్కగా వెళ్ళి భోజనం చేసి రండి. పిల్లలు కాస్త రిఫ్రెష్ అవుతారు" అన్నాడు సూర్యారావు.

"మీరు భోజనం చేయరా మామయ్యా!" అంది సునంద.

"లేదమ్మా అంతగా ఆకలి లేదు. ఈపూట తినను" అని ఆయన ఒదులిచ్చాడు.

"నువ్వుకూడా రా నాన్న సరదాగా అందరం కలిసి వెళదాం" అన్నాడు రాజశేఖర్. "నిజంగా నాకు ఆకలి లేదురా. మీరు వెళ్ళిరండి" బదులిచ్చాడు ఆయన.

"పిల్లల్ని రెడీ చేయవోయ్. ఈలోపు నేను స్నానం చేసి వస్తాను" అంటూ బాత్‌రూమ్‌లోకి దూరాడు రాజశేఖర్.

పావుగంట తర్వాత అంతా బయటకు వెళ్ళిపోవడంతో టీవీ చూస్తూ కూచున్నాడు సూర్యారావు.

చిన్నప్పటి నుంచి రాజశేఖర్‌ను కొడుకులాగా కాకుండా స్నేహితుడిలాగా చూసేవాడు సూర్యారావు. స్వతహాగా తనూ ఉపాధ్యాయుడు కావడంతో రాజశేఖర్‌తో వయసుకు తగ్గట్టు వ్యవహరిస్తూ ఉండేవాడు. వారిరువురు తండ్రీ కొడుకులుగా కాకుండా స్నేహితుల్లా అన్ని విషయాలు మాట్లాడుకునేవారు. అందుకే ఏ వయసు వారితో ఆ వయసు మనిషిలా వ్యవహరించే తండ్రి అంటే రాజశేఖర్‌కి చాలా ఇష్టం. క్రికెట్, రాజకీయాలు, సినిమాలు ఒకటేమిటి అన్ని విషయాలు వారిరువురు మధ్య చర్చకి వచ్చేవి.

గంటసేపట్లో భోజనం చేసి హోటల్ నుంచి తిరిగివచ్చారు.



"పిల్లలతో కాన్వెంట్లలో రెయిన్‌రెయిన్‌గో ఎవే అంటూ రైమ్స్ చదివిస్తాం మనం. దీనివెనకున్న సారాంశాన్ని మనం ఏమాత్రం అర్థం చేసుకోవడం లేదు. పట్టనట్లే ఉంటున్నాం. పశ్చిమ దేశాలలో మంచు ఎక్కువ. ఆ దేశాల్లో వర్షాన్ని వెళ్లిపొమ్మని, సూర్యుడిని రమ్మని ఆహ్వానిస్తూ పాడే పద్యం. సూర్యుడి రాకతో తమ పంటలు పండుతాయనే ఉద్దేశంతో రాసుకున్న పద్యం ఇది. వాతావరణ పరిస్థితులు తమ పిల్లలకు తెలియడంకోసం వీటిని వాళ్ళ సిలబస్‌లో చేర్చుకున్నారు. అలాగే మన దగ్గర కూడా 'వానావానా వల్లప్ప' అంటూ పల్లెల్లో స్కూలు పిల్లలచేత పాడించేవారు. దానర్థం వర్షాన్ని ఆహ్వానించడం.

పిల్లలను పడుకోబెట్టడానికి సునంద వారిని లోపలికి తీసుకెళ్ళింది.

రాజశేఖర్ మాత్రం తండ్రితో కబుర్లు చెబుతూ అక్కడే కూచున్నాడు. ఆఫీసులో ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగ్ క్లోజింగ్స్ దగ్గరి నుంచి విఆర్‌ఎస్ వరకు చాలా విషయాలు మాట్లాడుతూ కూచున్నారు ఇద్దరు.

"తెల్లవార్లూ మాటల్లో మునిగి తేలుతారా?" అంటూ నవ్వుతూ హాల్లోకి వచ్చింది సునంద.

"వెళ్ళరా! టైం పది అవుతోంది. మళ్ళీ పొద్దున్నే ఆఫీసుకు వెళ్ళాలి" అంటూ లేచి గదిలోకి వెళ్ళిపోయాడు సూర్యారావు.

పదిరోజుల నుంచి ఆలోచిస్తున్నా ఏం వ్యాపకం పెట్టుకోవాలో అర్థం కావడంలేదు సూర్యారావుకి. అలా లైబ్రరీకి, ఇంటికి ఇదే దినచర్య అయింది. నలభైఏళ్ళుగా ఏదో పనిచేస్తూ ఉన్న తను ఖాళీగా ఉండటమన్న ఆలోచనే భరించలేకపోతున్నాడు అతను. రేపు ఈ విషయం రాజశేఖర్‌తో మాట్లాడాలనుకుంటూనే నిద్రలోకి జారుకున్నాడు.

తెల్లవారి లేచింది మొదలు ఉరుకులు పరుగులు హడావిడి.

శనివారం కావడంతో ఆఫీసు నుంచి త్వరగా వచ్చేస్తామంటూ వెళ్ళిపోయారు రాజశేఖర్ సునందలు.

యూనిట్ టెస్టుల ఫలితాలు ఇస్తారంటూ పిల్లలూ తొందరగా వెళ్ళిపోయారు.

సూర్యారావు పనులు ముగించుకుని నెమ్మదిగా లైబ్రరీకి వెళ్ళాడు. ఏదో ఒక పుస్తకం తీసి చదవడం మొదలుపెట్టినా ఎక్కువసేపు కూచోవాలనిపించక ఇంటికి వచ్చేశాడు. శనివారం ఆఫ్‌డే స్కూలు అని పిల్లలు కూడా త్వరగా ఇంటికి వచ్చారు.

తాతయ్య నాకు ఫస్టుర్యాంకు వచ్చింది అంటూ సూర్యతేజ ప్రోగ్రెస్ కార్డు తీసుకొచ్చాడు. మనవరాలు కూడా తన కార్డును తీసుకొచ్చి చూపించింది. "అక్కా నాకు టెల్గులో నైంటి మార్క్స్ వచ్చాయి తెలుసా?" అన్నాడు సూర్యతేజ. ఏం కాన్వెంట్ స్కూల్లో. ఏం టీచర్లో పిల్లవాడికి సబ్జెక్టును ఏవిధంగా పలకాలో కూడా చెప్పకుండా వాడికి అందులో అన్ని మార్కులు వేశారనుకుంటూ "టెల్గు కాదురా తెలుగు అని పలకాలి" అని చెప్పాడు మనవడికి సూర్యారావు.

పిల్లలు చాలా తెలివి కలవారే. కాని మనం వాళ్ళకి ఏం నేర్పిస్తే అదే నేర్చుకుంటారు. వాడు సరిగా అర్థం చేసుకోలేదంటే మనం సరిగా చెప్పనట్టే అని మనసులో అనుకున్నాడు సూర్యారావు.

భోజనం చేసి రండి అన్నాడు పిల్లలిద్దరినీ.

వాళ్ళు గబగబా నాలుగు మెతుకులు తిని వచ్చి ఛానల్స్ మార్చుకుంటూ టీవీ ముందు కూర్చున్నారు. కొడుకు కోడలు రావడంతో ఇంట్లో హడావిడి మొదలైంది. వాళ్ళు భోజనాలు చేసి హాల్లో కూర్చున్నారు.

పిల్లలు ఆనందంగా తమ ప్రోగ్రెస్ కార్డులు తెచ్చి అమ్మానాన్నలకు చూపించారు.

"వెరీగుడ్" అంటూ కార్డుల మీద సంతకం చేశాడు రాజశేఖర్.

"ఎలా చదువుతున్నారు మామయ్య మీ మనవలు" అంటూ సూర్యారావును ప్రశ్నించింది సునంద.

"పుస్తకాలకు సంబంధించినంత వరకు పిల్లలకు చక్కటి పరిజ్ఞానం వుంది. కాని వ్యవహారిక విషయాలలోనే అవగాహనాలోపం ఏర్పడవచ్చు" అన్నాడు సూర్యారావు.

"ఏ విషయంలో" అంటూ ప్రశ్నించాడు రాజశేఖర్.


"మన పిల్లలనేకాదు వచ్చిన దగ్గర నుంచి స్కూలు పిల్లలందర్నీ గమనిస్తున్నాను. పుస్తకాలు, స్కూలు వీటన్నిటి వరకు ఓ.కె. కాని తమ చుట్టూ జరుగుతున్న సమాజాన్ని అర్థం చేసుకోవడానికి వాళ్ళకు అవకాశం లేకుండా పోయింది. దానికితోడు మనమూ కాన్వెంట్ స్కూల్స్ పేరిట పాశ్చాత్య దేశాల నుంచి చేసుకున్న చదువుల్ని వారిపై రుద్దుతున్నాం".

ఏ విషయాన్ని అర్థం చేసుకోకుండా తండ్రి అంత త్వరగా ఒక విషయంపై ఒక నిర్ణయానికి రాడని రాజశేఖర్‌కు తెలుసు. అందుకే ఆసక్తిగా ముందుకు వంగి మరీ వింటున్నాడు.

మళ్ళీ సూర్యారావే చెప్పడం మొదలుపెట్టాడు. "పిల్లలతో కాన్వెంట్లలో రెయిన్‌రెయిన్ గో ఎవే అంటూ రైమ్స్ చదివిస్తాం మనం. దీనివెనకున్న సారాంశాన్ని మనం ఏమాత్రం అర్థం చేసుకోవడంలేదు. పట్టనట్లే ఉంటున్నాం. పశ్చిమ దేశాలలో మంచు ఎక్కువ. ఆ దేశాల్లో వర్షాన్ని వెళ్లిపొమ్మని, సూర్యుడిని రమ్మని ఆహ్వానిస్తూ పాడే పద్యం. సూర్యుడి రాకతో తమ పంటలు పండుతాయనే ఉద్దేశంతో రాసుకున్న పద్యం ఇది. వాతావరణ పరిస్థితులు తమ పిల్లలకు తెలియడంకోసం వీటిని వాళ్ళ సిలబస్‌లో చేర్చుకున్నారు. అలాగే మన దగ్గర కూడా 'వానావానా వల్లప్ప' అంటూ పల్లెల్లో స్కూలు పిల్లలచేత పాడించేవారు. దానర్థం వర్షాన్ని ఆహ్వానించడం. ఇది మన పిల్లలకు తెలియడంకోసం మన ప్రాంతంలో రాసుకున్న పద్యం. ఇది పాడినంత మాత్రాన వర్షం వస్తుందా రాదా అన్నది కాదు ప్రశ్న. ఎంతవరకు దీనిపై పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామనేది ప్రశ్న" అన్నాడు సూర్యారావు.

మనం అనాలోచితంగా చేసే పనుల వెనక ఇంత అర్థం ఉందా అని ఆశ్చర్యపోయారు రాజశేఖర్, సునందలు.

"నేను ఈ పద్యం విషయాన్ని ఎందుకంత సీరియస్‌గా చెబుతున్నానంటే



వారంరోజుల క్రితం మన వెన్నెల, ఆమె స్నేహితురాలు కూర్చొని నోట్సు రాసుకుంటూ మాటల్లో పడ్డారు. బియ్యం గురించి వాళ్ళమధ్య చర్చ వచ్చింది. “ఏ కంపెనీలో తయారుచేస్తారోకాని ఇవి ఇంత సన్నగా ఉన్నాయి” అంటూ ఆ అమ్మాయి వ్యాఖ్యానించింది. అది ఆ అమ్మాయి తప్పుకాదు. ఆ అమ్మాయికి సరైన అవగాహన కల్పించలేకపోయిన విద్యావ్యవస్థది తప్పు. పొద్దున్నలేస్తే స్కూలు, ఆ తరువాత కంప్యూటర్ మధ్యలో టైం దొరికితే కంప్యూటర్ గేమ్స్. ఇవే పట్టణాల్లో పిల్లల వ్యావకాలు. చిలుకని బంగారు పంజరంలో ఉంచి చక్కగా పెంచుతున్నామని అనుకుంటాం. కాని స్వేచ్ఛగా ఉండే దాని ప్రాథమిక లక్ష్యాన్ని నియంత్రిస్తున్న విషయాన్ని పట్టించుకోవడం లేదు. అలాగే మన పిల్లలకు చక్కటి డ్రెస్‌లు, ఆడుకోవడానికి కంప్యూటర్లు ఇస్తున్నాం. కాని వారికి అవసరమైన కనీస పరిజ్ఞానాన్ని మనం అందించడంలేదు. విజ్ఞానం అంటే సైన్స్ లెక్కలు ఇవేకాదు. తన జీవితంలో కనిపించిన విషయాలపై ఎంతవరకు అవగాహన ఉందనేది కూడా ముఖ్యం” అని చెప్పుకువచ్చాడు.


కాస్సేపు ఆగాడు. కొనసాగించడన్నట్లు సునంద, రాజశేఖర్‌లు ఆయనవైపు చూశారు.

“గ్రామీణ ప్రాంత విద్యార్థిని తీసుకో, వాడికి ప్రకృతిపై ఎంత చక్కటి అవగాహన ఉంటుందో. బడిలో మానసికంగా అలసిపోయి ఇంటికి వచ్చిన పిల్లలకు శారీరక వ్యాయామం అవసరం. కానీ ఇంటికి వచ్చాక మళ్ళీ హోంవర్క్, కంప్యూటర్ అంటూ వాడి మెదడుపై అనవసర భారాన్ని వేస్తున్నాం. చిన్న పిల్లవాడు ఏ కొంచెం అవకాశం వచ్చినా మట్టి దగ్గరకు వెళతాడు. ప్రపంచంలో ఎక్కడ చూసినా ఇదే జరుగుతుంది. ప్రకృతికి మానవుడికి ఉన్న అనుబంధం అది. కానీ ఇప్పుడు మనం ఆ సంబంధాన్ని తెంపుకుని ఒక కృత్రిమ వాతావరణంలో ఉంటున్నాం. ఇదే ఆరోగ్యకరమనుకుంటున్నాం” అన్నాడు సూర్యారావు.

“ప్రపంచంలో జరిగే ప్రతి విషయాన్ని తెలుసుకోవడం అవసరమా?” అని ప్రశ్నించాడు రాజశేఖర్.

“ప్రపంచంలో జరిగేవన్నీ మనకక్కర్లేదురా! కనీసం మన దైనందిన జీవితం గురించి కనీస అవగాహన ఉండాలి కదా! మనం తినే తిండిలోని పళ్ళు, గింజలు, ఆకులు, కాయలు ఇవి ఏ మొక్కలకు, చెట్లకు పండుతాయి. అవి మొక్కలోని ఏ భాగం నుంచి వస్తాయన్న విషయాలు తెలియాలి కదా! మన వాతావరణం, మన పరిస్థితులు, మన నేల, మన మూలాలు ఏమిటన్న విషయాన్ని మరిచిపోతే ఎలా?” అన్నాడు సూర్యారావు.

కొద్దిక్షణాల తర్వాత ఆయనే మాట్లాడుతూ “తాలిబాన్లు బుద్ధ విగ్రహాలు ధ్వంసం చేయడాన్ని అనాగరిక చర్య అంటూ విమర్శిస్తున్నాం, మనం మాత్రం నీతిమంతులమైనట్లు భుజాలు ఎగరేసుకున్నాం కానీ హైటెక్ మోజు



గ్రామీణ ప్రాంత విద్యార్థిని తీసుకో, వాడికి ప్రకృతిపై ఎంత చక్కటి అవగాహన ఉంటుందో. బడిలో మానసికంగా అలసిపోయి ఇంటికి వచ్చిన పిల్లలకు శారీరక వ్యాయామం అవసరం. కానీ ఇంటికి వచ్చాక మళ్ళీ హోంవర్క్, కంప్యూటర్ అంటూ వాడి మెదడుపై అనవసర భారాన్ని వేస్తున్నాం. చిన్న పిల్లవాడు ఏ కొంచెం అవకాశం వచ్చినా మట్టి దగ్గరకు వెళతాడు. ప్రపంచంలో ఎక్కడ చూసినా ఇదే జరుగుతుంది. ప్రకృతికి మానవుడికి ఉన్న అనుబంధం అది. కానీ ఇప్పుడు మనం ఆ సంబంధాన్ని తెంపుకుని ఒక కృత్రిమ వాతావరణంలో ఉంటున్నాం.

లో మనం నాశనం చేసుకుంటున్న సంస్కృతి గురించి ఎవరు చెప్పాలి. పురాతన సంస్కృతిని నాశనం చేయడమే తాలిబానిజం అయితే మనం అభినవ తాలిబాన్లంకామా” అని ప్రశ్నించాడు.

రాజశేఖర్ కూడా ఆలోచనల్లో పడ్డాడు. నిజమే నాగరికత మోజులో ఏం కోల్పోతున్నామో తెలుసుకోవడం లేదు. చిన్నప్పటి తన బాల్యానికి తన కొడుకు బాల్యానికి ఎంత తేడా. తనకు చిన్నప్పుడు ఈ ఆధునిక సౌకర్యాలు లేవు. కాని అపారమైన స్వేచ్ఛ ఉంది. మట్టి, గాలి, నీరు, చెట్లు ఇవన్నీ తన ఆటలో ప్రధాన భాగాలు. కాని ఇప్పుడు తన కొడుకు ఆటపాటల్లో వీటి భాగమే లేదు.

“వ్యక్తిగతంగా మనం ఒకళ్ళకు సమాజాన్ని మార్చలేంకదా నాన్న. ఆ సిలబస్‌ను తిరస్కరించి, వేరే సిలబస్‌ను రూపొందించడం మన చేతుల్లో లేదు కదా” అన్నాడు రాజశేఖర్.

“కావచ్చు. అయితే నేను చెప్పేది ఇప్పటి చదువుల్లో ఉన్నదంతా వ్యర్థం అనికాదు. నేను చదువుకున్నప్పటికీ, నువ్వు చదువుకున్నప్పటికీ, నీ కొడుకు చదువుకున్నప్పటి కాలాల విజ్ఞానంలో విపరీతమైన మార్పు వచ్చింది. అయితే ఇందులో మంచితోపాటు చెడూ వచ్చి చేరుతోంది. దానినుంచి మనకు హాని జరగకుండా మనం జాగ్రత్తపడాలి. మనం ఒక్కళ్ళమే సమాజాన్ని మార్చలేకపోవచ్చు. కానీ మనకు చేతనైనంత వరకు పిల్లలకు అవగాహన కలిగిద్దాం” అన్నాడు సూర్యారావు.

దానికి మనం ఏం చేయాలన్నట్టు తండ్రివైపు చూశాడు రాజశేఖర్.

“వారం పదిరోజుల నుంచి తోచడంలేదు. నువ్వు ఒప్పుకుంటే నీ పిల్లలకన్నా ఇలాంటి విషయం అవగాహనకు రావడం కోసం కొన్ని పనులు చేద్దాం అనుకుంటున్నా” అని చెప్పాడు సూర్యా రావు.

“అదేంటి నాన్నా అలా అంటారు. మీ మాట నేను ఎప్పుడైనా కాదన్నానా” అంటూ భార్యవైపు తిరిగి “ఏమంటావు సునందా” అన్నాడు రాజశేఖర్.

“మీ ఇష్టం మామయ్య. మీరు పరాయివారు కాదుకదా. మీ మనవలు మీ ఇష్టం” అంది సునంద.

‘థాంక్యూ’ అం టూ ఏం చేయబోతున్నాడో చెప్పాడు సూర్యారావు.

“ఏం లేదురా, ప్రతి సెకండ్ సాటర్‌డే సండేలప్పుడు పిల్లలను మన ఊరుకు తీసుకువెళతాను. నా వెంట ఉండి వాళ్ళు మన పొలం పనులు చూస్తారు. ఈ యాంత్రిక జీవితం నుంచి వారికి కొంచెం ప్రశాంతత లభిస్తుంది.

అంతేకాదు మనం ప్రతీ పండగను సొంత ఊళ్ళోనే జరుపుకుందాం. పిల్లలకి గ్రామీణ జీవితంతో సంబంధమూ ఏర్పడుతుంది. ఇక్కడ కూడా ఇంట్లో ఉన్న సమయంలో పిల్లలు నాతోనే ఉంటారు. వాళ్ళ చదువులు నేను పర్యవేక్షిస్తాను. దీంతో నాకూ వ్యాపకం దొరుకుతుంది. పిల్లలకు అవగాహనా పెరుగుతుంది. మీకు కొంచెం విశ్రాంతి లభిస్తుంది. ఏమంటారు” అంటూ కొడుకు వైపు చూశాడు సూర్యారావు.

“మీ ఇష్టం, మాకు అంతకన్నా సంతోషం ఏముంది” అన్నారు రాజశేఖర్, సునందలు.

ఏదో ఒక వ్యాపకం లేదని బాధపడుతున్న తనకు మరో జనరేషన్‌ని గైడ్ చేసే అవకాశం దొరికింది అనుకున్నాడు సూర్యారావు.

●

## ఇచ్చిన మాట జవదాటను



‘వషు భగ్నాని’ నిర్మిస్తున్న ‘ఓం జై జగదీష్’ సినిమానుంచి నేను వేయనని టబు తప్పుకుందని. సరిగా షూటింగ్‌లకు రావటంలేదని బాలీవుడ్ జనాలు రకరకాలుగా అనుకుంటున్నారు. ప్రొఫెషనల్‌గా బాగా అభివృద్ధిలోకి వచ్చే వరకే మాటవింటారు. తరువాత వాళ్ళ మాట వినాలని, అందుకు టబునే ఉదాహరణ అని అనుకుంటున్నారు. ఈ విషయం గురించి టబును కదిపితే “నేను ‘ఓం జై జగదీష్’ కు సైన్ చేయకముందే అనుపమ్‌ఖేర్‌తో సినిమా రెండవషెడ్యూల్ అప్పుడు అందుబాటులో ఉండనని చెప్పాను. ఇది ఆస్ట్రేలియాలో షూటింగ్ జరుగుతుంది. మీరు ఇచ్చిన డేట్లకు నాకు బాస్కి(మేఘనా గుల్జార్) ‘ఫిల్హాల్’ కు డేట్లు ఇచ్చాను అని చెప్పాను.” నిర్మాత అందుకు ఒప్పుకోవటంతో డేట్లతో ఎడ్జస్ట్ చేసుకున్నాం. ముందుగా ఇచ్చిన డేట్లు మేఘనాకు చాలా ముఖ్యం అందుకని ఆవిడ ఒప్పుకోలేదు. దాంతో వషు, అనుపమ్ గార్లను ఇబ్బందికి గురిచేయాల్సి వచ్చింది అని చెప్పింది. అయితే టబు చెప్పినమాట జవదాటదన్నమాట.

**- కిరణ్**